ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతున్న రామకృష్ణ

రాజ్యాంగంపై దాడి...

- ఐక్యంగా తిప్పికొట్టాలి - మానవ హక్కుల వేదిక తెలుగు రాష్ట్రాల కన్వీనర్ చంద్రశేఖర్

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

రాజ్యాంగంపై వివిధ రూపాల్లో బిజెపి దాడి చేస్తోందని, దానిని ఐక్యంగా తిప్పికొట్టాలని మానవ హక్కుల వేదిక తెలుగు రాష్ట్రాల కన్వీనర్ ఎ.చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం కర్నూలు నగరంలోని కార్మిక, కర్షక భవన్‌లో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక, కెవిపిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో 'రాజ్యాంగం – ఎదురవుతున్న సవాళ్లు'పై సదస్సు నిర్వహించారు. లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు ప్రసాద్ శర్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. రాజ్యాంగ పీఠికలో 'మేము' అనే పదానికి ప్రజలు అని అర్థమని, దానికి ఈరోజు భిన్నమైన అర్థాలు ఇస్తున్నారని తెలిపారు. ఇది రాజ్యాంగంపై పెద్ద దాడి అని చెప్పారు. స్వతంత్రంగా ఏర్పడిన న్యాయ వ్యవస్థను చెప్పుచేతల్లో ఉంచుకోడానికి వివిధ రకాలుగా మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారని, ఇది ప్రమాదకరమని తెలిపారు. రాజ్యాంగ పీఠికకు అర్థాలు మారుస్తూ దానిని విచ్ఛిన్నం చేసేలా ఉప రాష్ట్రపతి, లోక్ సభ స్పీకర్ మాట్లాడుతున్నారన్నారు. లౌకిక, స్వామ్యవాదభావాలకు తీవ్ర విఘాతం కలుగుతోందని, రాజ్యాంగ మౌలిక స్వభావాలను మార్చే సవరణలను ఒప్పుకోకూడదని చెప్పారు. పక్క దేశాల నుంచి భారతదేశానికి రావాలంటే కొన్ని మతాలకు చెందిన వారే అయి ఉండాలని సిఎఎ తీసుకొచ్చారని, దానిపై పెద్ద ఉద్యమం చేస్తే ప్రభుత్వం కొంత వెనక్కి తగ్గిందని తెలిపారు. ఈ రోజు ప్రభుత్వం మత ప్రాతిపదికన విభజించాలని చూస్తోందన్నారు. రాజ్యాంగాన్ని కించపరుస్తూ ఆర్ఎస్ఎస్ పుస్తకాలు ప్రచురించిందని, చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు సాగుతున్నాయని తెలిపారు. వాటిని జాగ్రత్తగా గమనించకపోతే హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సభలు, సమావేశాలపై నియంత్రణ కోసం జిఒ 1 తీసుకొచ్చిందన్నారు. ఏ వర్గాన్నీ విడిచి పెట్టకుండా హక్కులను కాలరాస్తున్నారన్నారు. కులం ఆధారంగానే రిజర్వేషన్లు ఉండాలని అంబేద్కర్ చెబితే ఇప్పుడు ఆర్థిక స్థితి ఆధారంగా తీసుకొస్తున్నారన్నారు. అంతకుముందు కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు ఎమ్.డి.ఆనంద్ బాబు రాజ్యాంగ పీఠిక చదివి వినిపించి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సంపద అందరికీ సమానంగా పంచి పెట్టాలని రాజ్యాంగంలో స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తితో పాలన కొనసాగుతోందా అనేది పెద్ద ప్రశ్న అని అన్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక అసమానతలు పెరిగిపోయాయన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, పాలకుల మెడలు వంచి దాన్ని అమలు చేయించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాజ్యాంగాన్ని అందరికీ వివరించి చెప్పినట్లయితే భారతదేశాన్ని ఒక మంచి దేశంగా తీర్చిదిద్దడానికి వీలుంటుందన్నారు. సుందరయ్య స్ఫూర్తి కేంద్రం కన్వీనర్ జెఎన్.శేషయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి గురుశేఖర్ పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న చంద్రశేఖర్

రాజ్యాంగ ప్రతిజ్ఞ చేస్తున్న సదస్సుకు హాజరైన వారు

రైతులకిచ్చిన హామీలు అమలు చేయని

మోడీని ఇంటికి సాగనంపాలి

- అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో ట్రాక్టర్, బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

రైతులకిచ్చిన హామీలను అమలు చేయని ప్రధాని మోడీని ఇంటికి సాగనంపాలని అఖిలపక్ష రైతుసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కర్నూలు బళ్లారి చౌరస్తా నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు అఖిలపక్ష రైతుసంఘాల ఆధ్వర్యంలో ట్రాక్టర్, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ అధ్యక్షత వహించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన రైతుసంఘం రాష్ట్ర నాయకులు పి.రామచంద్రయ్య, రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, రైతు కూలీ సంఘం నాయకులు నరసింహులు, రైతు కూలీ సంఘం నాయకులు విశ్వనాథ్ రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం మాట్లాడారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, విద్యుత్ సంస్కరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. రుణమాఫీ చట్టం చేయాలని, పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో మృతి చెందిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. రైతులకు, కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.5 వేల పింఛను ఇవ్వాలని, లఖీంపూర్ ఘటనకు పాల్పడిన కేంద్ర మంత్రి కుమారుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ చట్టాల ఉపసంహరణ సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం దురదృష్టకరమని తెలిపారు. కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇవ్వడం, రైతులకు రుణమాఫీ చేయమంటే ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందని చెప్పడం సమంజసం కాదని విమర్శించారు. సంవత్సరం కాలమైనా ఇచ్చిన హామీలు అమలు చేయలేదంటే ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. వ్యవసాయ చట్టాల ఉద్యమం సందర్భంగా 750 మంది రైతులు మృతి చెందితే వారికి ఇప్పటివరకు నష్టపరిహారం ఇవ్వలేదని తెలిపారు. దేశవ్యాప్తంగా వేలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. పంటలకు గిట్టుబాటు ధర లేదని, పెట్టుబడి ఖర్చులు పెరిగిపోతున్నాయని తెలిపారు. వ్యవసాయాన్ని కాపాడడం కోసం మద్దతు ధర చట్టం చేస్తానని, పెట్టుబడి ఖర్చులు తగ్గిస్తామని ప్రధాని మోడీ చెప్పారని గుర్తు చేశారు. అప్పులు పెరిగి ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకోవాల్సింది పోయి విద్యుత్ సంస్కరణ చట్టాన్ని తెచ్చి మరింత భారం మోపేందుకు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని కోరారు. రైతులందరూ రాజకీయాలతో సంబంధం లేకుండా ఐక్యమై రాబోయే కాలంలో మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని తెలిపారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మునెప్ప, ఎస్‌యుసిఐ నాయకులు నాగన్న, ఖాదర్, సిపిఐ నాయకులు రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గురుశేఖర్, ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎ.కృష్ణ, గొందిపర్ల మాజీ సర్పంచి జి.ఆంజనేయులు, ఎపి రైతు సంఘం కర్నూలు, ఓర్వకల్లు, కల్లూరు మండల నాయకులు మృత్యుంజయ, మధు, హరిబాబు, నాయకులు నాగన్న, సిఐటియు నాయకులు మధు, రైతు కూలీ సంఘం నాయకులు వెంకటస్వామి, ఖాజా, ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ నాయకులు శ్రీనివాసులు, శ్రీరాములు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి సమిష్టి కృషి

- కలెక్టర్ కోటేశ్వరరావు - ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- శకటాల ప్రదర్శనలో ఎస్ఎస్ఎ, హౌసింగ్, పంచాయతీరాజ్

- ఉద్యోగులకు ఉత్తమ సేవ పురస్కారాలు అందజేత - ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు సమిష్టి కృషి అవసరమని కలెక్టర్ పి.కోటేశ్వరరావు తెలిపారు. గురువారం నగరంలోని పోలీసు పెరేడ్ మైదానంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా కలెక్టర్ పి.కోటేశ్వరరావు, ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, జెసి రామసుందర్‌రెడ్డి, డిఆర్ఒ ఎస్‌వి.నాగేశ్వరరావుతోపాటు కర్నూలు రేంజ్ డిఐజి, పలువురు జిల్లా జడ్జిలు హాజరయ్యారు. ముందుగా కలెక్టర్ కోటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పరిపాలనలో అనేక మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. నవరత్నాల కింద ప్రధానంగా జిల్లాల్లో 57 వేలకు పైగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఉగాది నాటికి 13 వేల ఇళ్లు పూర్తి చేసే గృహ ప్రవేశాలు చేపడతామని తెలిపారు. నాడు–నేడు ద్వారా రూ.499 కోట్లతో 1,061 ప్రభుత్వ పాఠశాలల్లో మార్పులు తీసుకు రానున్నామని వివరించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు 354 వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ నిర్మాణాలు చేపట్టి, అందులో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. రూ.120 కోట్లతో స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌ను త్వరలో పూర్తి చేసి రోగులకు అందుబాటులో తీసుకొస్తామని తెలిపారు. జల్ జీవన్ మిషన్ కింద జిల్లాలో అన్ని గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఆదోని ప్రాంతంలో ఆటోనగర్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఓర్వకల్ పారిశ్రామిక వాడలో పరిశ్రమల ఏర్పాటుకు అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయన్నారు. 'గడపగడపకు మన ప్రభుత్వం' కింద రూ.32 కోట్లతో 695 పనులను చేపట్టి జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. ఆదోని పశ్చిమ ప్రాంతంలో ఉపాధి కూలీల వలసల నివారణకు చర్యలు చేపట్టామని చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు

సంక్షేమ పథకాలను వివరిస్తూ శకటాల ప్రదర్శన

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆయా శాఖల ఆధ్వర్యంలో శకటాల ప్రదర్శన చేపట్టారు. దాదాపు 12 ప్రభుత్వ శాఖలకు చెందిన శకటాలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. ప్రథమ స్థానంలో సమగ్ర శిక్ష అభియాన్, ద్వితీయ స్థానంలో గృహ నిర్మాణ శాఖ, తృతీయ స్థానంలో పంచాయతీరాజ్ శాఖ శకటాలు నిలిచాయి.

దేశభక్తి గీతాలతో చిన్నారుల ప్రదర్శన

దేశభక్తి గీతాలతో విద్యార్థులు చేపట్టిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఎడిపై వరల్డ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 'ఏకదంతాయ వక్రతుండాయ' ప్రదర్శన చేపట్టారు. కర్నూలు నగరంలో ఉన్న యుఆర్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 'ఎత్తర జెండా' పాటకు నృత్య ప్రదర్శన చేశారు. అతేనా పాఠశాలకు చెందిన విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. క్రిష్ణగిరి కెజిబివి పాఠశాల విద్యార్థులు రోప్ స్కిప్పింగ్ డ్యాన్స్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యార్థినులు లంబాడీ డ్యాన్స్, కేశవ రెడ్డి పాఠశాల విద్యార్థులు తొలి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత చరిత్రను తెలియజేస్తూ నృత్య ప్రదర్శన నిర్వహించారు. వీరందరికీ కలెక్టర్, ఎస్పీలు బహుమతులను అందజేసి అభినందించారు.

ఆకట్టుకున్న స్టాల్స్

జిల్లాలోని ఆయా ప్రభుత్వ శాఖల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ ప్రత్యేకంగా ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో 15 శాఖలకు చెందిన స్టాల్స్‌ను ప్రదర్శించగా మొదటి బహుమతి వ్యవసాయ శాఖ, రెండో బహుమతి జిల్లా మహిళా, శిశు అభివృద్ధి సంస్థ (ఐసిడిఎస్), మూడో బహుమతి గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యం, మత్స్యశాఖ కైవసం చేసుకున్నాయి.

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు సత్కారం

స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఏడుగురు స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు కలెక్టర్, ఎస్పీ ప్రత్యేకంగా సత్కరించారు. వారి కుటుంబ సభ్యులతో కలెక్టర్ ఆప్యాయంగా వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.

ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలు అందజేత

జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఉత్తమ సేవలందించిన పలువురు అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇందులో 33 మంది జిల్లా అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేయగా మిగిలిన శాఖలకు చెందిన ఉద్యోగులు కూడా అందుకున్నారు.

జెండాను ఎగురవేస్తున్న అధికారులు

శతటాల ప్రదర్శనలో ప్రథమ స్థానంలో నిలిచిన సమగ్ర శిక్ష అభియాన్ శకటం

చిరుతపులి కళేబరం గుర్తింపు

వెల్దుర్తి : వెల్దుర్తి గ్రామ రెవెన్యూ పరిధిలో సుబ్బయ్య తాత దేవాలయం సమీపంలో ఉన్న కొండగుట్టల్లో చిరుతపులి కళేబరాన్ని జిల్లా అటవీశాఖ అధికారి శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం గుర్తించారు. ఆయన మాట్లాడుతూ స్థానిక గొర్రెల కాపరుల సమాచారం మేరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శకుంతల, ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డిలు పరిశీలించి తమకు సమాచారమందించారని తెలిపారు. చిరుత పులి నమూనాలను సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించామని చెప్పారు. పశు వైద్యాధికారి శాంతలత పోస్టు మార్టం నిర్వహించి, దహన సంస్కారాలు చేశారు. ఆర్వో సూర్య చంద్ర రాజు, డిఆర్ఓ పీరయ్య, ఎన్జీవో శ్రీధర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలి

కర్నూలు హాస్పిటల్ : రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్ సాయిబాబా, 32వ వార్డు కార్యదర్శి సుధాకరప్ప అన్నారు. గురువారం 32వ వార్డు ముజఫర్ నగర్ టీ నరసింహాయ్య స్మారక గ్రంథాలయంలో గ్రంథాలయ అధ్యక్షులు ప్రభాకర్ అధ్యక్షతన స్వాతంత్ర సమర యోధుడు వీర శేఖరయ్య స్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి బి చంద్ర శేఖర్ అజాద్, కోశాధికారి తారక్, కమిటి సభ్యులు చిన్న, బషీర్, కిషన్, సిఐటియు నాయకులు సుధాకర్, పెద్ద ఆనంద్, మహిళా సంఘం నాయకులు ఒబులమ్మ, టీసీ లక్ష్మమ్మ కుట్టు శిక్షణ మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పురపాలక ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

కర్నూల్ కార్పొరేషన్ : రాష్ట్రంలోని పురపాలక ఉపాధ్యాయులను విద్యా శాఖ పరిధిలోకి తీసుకొని వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా, ఇప్పటికీ ఏ ఒక్క ప్రయోజనం జరగలేదని ఎపి పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య కర్నూలు జిల్లా అధ్యక్షులు డి.ఆర్. గోపాల్ రెడ్డి, సిటీ యూనిట్ అధ్యక్షులు శ్యాం సుందర్ అన్నారు. కర్నూలు సిటీ యూనిట్ ప్రధాన కార్యదర్శి యస్. రాముడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా కార్యదర్శి మురళి, రామ చంద్రా రెడ్డి, నిర్మల్ కుమార్ ఇతర ముఖ్య కార్యదర్శులు పాల్గొన్నారు.

బిజెపి, వైసిపి విధానాలను ప్రతిఘటించండి

కర్నూలు కలెక్టరేట్ : బిజెపి, వైసిపి విధానాలను ప్రజలు ప్రతిఘటించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సుధాకర్ బాబు పేర్కొన్నారు. గురువారం కర్నూల్ నగరంలో హాత్ సే హాత్ జోడో అభయాన్ పాదయాత్రను డిసిసి అధ్యక్షుడు సుధాకర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయన్నారు. మార్చి 26 వరకు అన్ని నియోజకవర్గాల్లో ఈ పాదయాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. అంతకుముందు కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిటీ అధ్యక్షుడు జాన్ విల్సన్ డిసిసి ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్తా కాంగ్రెస్ నాయకులు బతకన్నా సత్యరాజు అమరేందర్ రెడ్డి కాజా హుస్సేన్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- వాడవాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కర్నూలు జిల్లా వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం జరిగాయి. మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఆయా శాఖల అధికారులు తమ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో, పోలీస్ స్టేషన్ల ఆవరణంలో పోలీస్ అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు.

కర్నూలు కలెక్టరేట్ : కర్నూల్ నగరంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. రవీంద్ర విద్యాసంస్థల్లో వ్యవస్థాపకులు జి పుల్లయ్య, నారాయణ విద్యాసంస్థల్లో డీన్ పి లింగేశ్వర్ రెడ్డి సాయి సుబ్బయ్య రవీంద్ర పాఠశాలలో కరస్పాండెంట్ పిబివి సుబ్బయ్య, సిరాక్ పాఠశాలలో అధినేత జిఎండి ఇబ్రహీం, సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఐశ్వర్య అనూప్, అధినా పాఠశాలలో ప్రిన్సిపల్ కెబి జ్యోతి జాతీయ జెండగాను ఎగురవేశారు. **కర్నూలు క్రైం :** కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో కర్నూలు రేంజ్ డిఐజి యస్.సెంథిల్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎఆర్ డిఎస్పీ ఇలియాజ్ భాషా, డిఐజి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పుల్లయ్య కాలేజ్‌లో కర్నూలు జామిత్ ఉలమా ఎ హింద్ మదరాస వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ విచ్చేసి గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. **కర్నూలు కార్పొరేషన్ :** పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ సెంటర్‌లో ఏపీ ఎస్సీ ఎస్టీ లాయర్స్ ఫోరం అధ్యక్షులు వై.జయరాజు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మేయర్ బివై.రామయ్య, కమిషనర్ భార్గవ్ తేజ, మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద మేయర్ బివై. రామయ్య, జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కార్యదర్శి కె.ప్రకాష్, చైర్మన్ మద్దూర్ సుభాష్ చంద్రబోస్, ఏపి ఎస్‌పిడిసిఎల్ కార్యాలయంలో ఎస్‌సి ఎం.ఉమాపతి, ఎపిఎస్ ఆర్‌టిసిలో ఆర్ఎం.రామం, ఆర్అండ్‌బి కార్యాలయాల వద్ద ఎస్సీ నాగరాజు, ఈఈ కార్యాలయం వద్ద ఏవి శ్రీధర్ రెడ్డి, లేబర్ కార్యాలయం వద్ద అసిస్టెంట్ లేబర్ ఆఫ్ కమిషనర్ వెంకటేశ్వర్లు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ తాండ్రపాడు సర్పచ్ బాల పీరా ఆధ్వర్యంలో రిటైర్డ్ ఆర్మీ ఖజా హుస్సేన్, ఆవాజ్ రాష్ట్ర నాయకులు ముహమ్మద్ షరీఫ్‌లు పాల్గొని మాట్లాడారు. ఆవాజ్ కమిటీ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్లా, రఫీక్ పాల్గొన్నారు. ఎస్‌డిపిఐ ఆధ్వర్యంలో కర్నూలులోని ఆజాద్ చౌక్‌లో జిల్లా అధ్యక్షులు జహంగీర్ అహ్మద్ జాతీయ జెండాను ఎగురవేశారు. **కెవిపిఎస్ ఆధ్వర్యంలో :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్‌లో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కెవిపిఎస్ కర్నూలు ఓల్డ్ సిటీ కార్యదర్శి ఆంద్రా గురుస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి యం డి ఆనంద్ బాబు మాట్లాడారు. కెవిపిఎస్ మాజీ నగర కార్యదర్శి మారెళ్ళ విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్‌జి కృష్ణ, డి.విజయమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ పెద్దబాబు, జిల్లా కమిటి సభ్యులు పాల్గొన్నారు. **కోడుమూరులో** ఆవాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ షాది ఖానా ముందు మండల కార్యదర్శి మహమ్మద్ అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఏ.సుభాన్, పుట్టపర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్యామ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆవాజ్, సిఐటియు, సిపిఐ, సిపిఎం, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. **తుగ్గలి :** తుగ్గలి, జొన్నగిరి, పెండేకల్ ఆర్ఎస్, పగిడి రాయి, రాతన, ఎద్దులదొడ్డి తదితర గ్రామాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. **వెల్దుర్తి :** మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. **సి.బెళగల్** మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ శివశంకర్ నాయక్, ఎంపీడీఓ రాముడు, లైబ్రేరియన్ వెంకట రమణ పాల్గొన్నారు. **కర్నూలు హాస్పిటల్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అడిషనల్ డిఎంఇ సూపరింటెండెంట్ డా.నరేంద్రనాథ్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. కర్నూలు వైద్య కళాశాల అడిషనల్ డీఎంఈ, ప్రిన్సిపాల్ డా. సుధాకర్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా. సిప్రభాకర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కల్లూరు జెడ్పిహెచ్ఎస్‌లో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక వార్డ్ కార్పొరేటర్ సాపురు మాధురి, నాయకులు సాపురు వీరయ్య, పాఠశాల హెచ్ ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, స్థానిక వార్డ్ కార్పొరేటర్ గాజుల శ్వేతారెడ్డి పాల్గొన్నారు. అబ్బాస్ నగర్‌లోని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత్ రెడ్డి, పాల్గొన్నారు 32వ వార్డు సుందరయ్య నగర్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ పతాకాన్ని విద్యా కమిటీ చైర్మన్ ముల్లా హుస్సేన్ సాహెబ్ ఆవిష్కరించారు. హెచ్ఎం సౌజన్య, సిపిఎం నాయకులు సిహెచ్ సాయిబాబా కె సుధాకరప్ప మాట్లాడారు. **కర్నూలు అగ్రికల్చర్ :** కెడిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యాలయం ముందు బ్యాంక్ చైర్మన్ మహాలక్ష్మి జెండా ఆవిష్కరించారు. సిఇఓ రామాంజనేయులు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో సిఇఓ నాసర రెడ్డి, ఇరిగేషన్ సిఈ కార్యాలయంలో చీఫ్ ఇంజనీరు కబీర్ బాషా జెండా ఎగురవేశారు. **పత్తికొండలో** ఆర్డిఓ మోహన్ దాసు, ఆయా శాఖల అధికారులు కార్యాలయాల వద్ద జెండావిష్కరణ చేశారు.

పుల్లయ్య విద్యాసంస్థల్లో

మాట్లాడుతున్న ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

కోడుమూరులో మాట్లాడుతున్న ఆవాజ్ నాయకులు

మాట్లాడుతున్న మేయర్ బివై రామయ్య

ఈ.తాండప్రాడులో...

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు

జెండా ఎగురవేస్తున్న ఎస్‌డిపిఐ నాయకులు

30న హైకోర్టుకు ఆర్‌యు విసి రిజిస్ట్రార్

- ఆగమేఘాలపై ఇద్దరు విద్యార్థులకు అడ్మిషన్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కోర్టు దిక్కరణ కేసులో రాయలసీమ యూనివర్సిటీ ఉపకులపతి ఆకేపోగు ఆనందరావు, రిజిస్ట్రార్ మధుసూదన్ వర్మలకు ఈ నెల 30న కోర్టుకు హాజరు కావాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవానంద్ బట్టు ఆదేశాలు ఇచ్చారు. రాయలసీమ యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు బి శ్రీరాములు, బి.నాగరాజులు 3, 4వ పిజిలు చదివేందుకు పిజి సెట్ రాయగా వారికి ఎంఎ తెలుగు, ఎంకాంలో సీట్లు వచ్చాయి. కానీ వర్సిటీ పాలకమండలి రెండుకంటే ఎక్కువ పీజీలు చదవకుడదని తీర్మానం చేశారు. దీంతో వారికి యూనివర్సిటీలో అడ్మిషన్స్ ఇవ్వకుండా నిరాకరించారు. ఇద్దరు విద్యార్థులు హైకోర్టు ఆశ్రయించారు.. ఆర్‌యు పాలకమండలి తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు న్యాయమూర్తి రద్దు చేసి విద్యార్థులు చదువుకోవడానికి అనుమతించాలని తీర్పు ఇచ్చారు. కానీ దానిని వర్సిటీ ఉన్నతాధికారులు అమలు చేయలేదు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో విద్యార్థులు మరోసారి కోర్టును ఆశ్రయించారు. వర్సిటీ ఉన్నతాధికారులపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ నెల 30న వర్సిటీ వైస్ ఛాన్సలర్‌తో పాటు రిజిస్ట్రార్లు కోర్టుకు హాజరు కావాలని ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో ఆగమేఘాల మీద విద్యార్థులకు గురువారం వర్సిటీ అధికారులు అడ్మిషన్లు వర్సిటీలో ఇచ్చారు.

గుండె పోటుతో సెంట్రింగ్ కార్మికుడు మృతి

సి బెళగల్ : బెళగల్‌లోని హొసన్నా మందిర్ సమీపంలో నివసిస్తున్న సెంట్రింగ్ కార్మికుడు గొల్ల శోభన్ బాబు (44) గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. మధ్యాహ్నం భోజనం చేసిన అనంతరం ఛాతిలో నొప్పి అంటూ కుప్పకూలిపోయాడు. కుటుంబీకులు ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నం చేస్తుండగానే మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మిదేవి, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- మున్సిపల్ ఛైర్మన్ శాంత

ప్రజాశక్తి - ఆదోని

కప్ అందజేస్తున్న మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్

ఎప్పుడూ విధుల్లో నిమగ్నమయ్యే ఉద్యోగులకు క్రీడలు మానసికోల్లాసం కలిగిస్తాయని మున్సిపల్ ఛైర్మన్ శాంత, కమిషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మున్సిపల్ పరిధిలోని ఉద్యోగులకు నాలుగు రోజులుగా ఆర్ట్స్ కళాశాల మైదానంలో క్రీడలు నిర్వహించారు. గురువారం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో క్రీడల్లో విజేతలుగా నిలిచిన జట్లకు ప్రోత్సహకాలతో పాటు జ్ఞాపికలు ప్రదానం చేశారు. మున్సిపల్ సిబ్బందికి, మున్సిపల్ ఉపాధ్యాయులకు, మున్సిపల్ సచివాలయ ఉద్యోగులకు, వాలంటీర్లకు క్రికెట్, షటిల్, కబడ్డీ, క్యారమ్స్, చెస్ క్రీడల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. క్రికెట్‌లో విన్నర్స్‌గా 5 స్టార్ వాలంటీర్ జట్టు, రన్నర్‌గా అడ్మిన్ టీం, షటిల్‌లో విన్నర్స్‌గా రాజు నాయక్, ఖాసీం, రన్నర్స్‌గా ఖలీల్, రామయ్య, క్యారమ్స్‌లో విన్నర్స్‌గా కృష్ణ, వీరేష్, చెస్‌లో విన్నర్స్‌గా గణేష్, రన్నర్స్‌గా రాముడు, కబడ్డీలో విన్నర్స్‌గా పిహెచ్ మెస్త్రీ టీం, రన్నర్స్‌గా పిహెచ్ వర్కర్స్ నిలిచి కప్‌లు అందుకున్నారు. టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన వారందరికీ నిర్వాహకులు మున్సిపల్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, కిలిచిన్ పేట మున్సిపల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సునీల్ రాజ్ కుమార్, శివ, జాన్, శ్రీమాన్, వినయ్, కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

45 మంది ఉపాధ్యాయుల బదిలీ

ప్రజాశక్తి - గోనెగండ్ల

బదిలీ పత్రాలు అందజేస్తున్న ఎంఇఒ

మండలంలోని వివిధ పాఠశాలల నుంచి 45 మంది ఉపాధ్యాయులు బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లినట్లు ఎంఇఒ వినోద్ కుమార్ తెలిపారు. గురువారం బదిలీ అయిన ఉపాధ్యాయులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 45 మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు వర్క్ అడ్జస్ట్‌మెంట్ కింద స్కూల్ అసిస్టెంట్లుగా తాత్కాలిక పదోన్నతిపై వారికి కేటాయించిన స్థానాలకు వెళ్లినట్లు తెలిపారు. వారందరికీ నెలకు రూ.2500 చొప్పున అదనపు భత్యం లభించనుందని చెప్పారు. వీరి స్థానంలో ఏర్పడిన ఖాళీలను అదనపు సిబ్బంది ఉన్న పాఠశాలల నుంచి సర్దుబాటు చేయనున్నట్లు తెలిపారు.

బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల ఖాళీ

గోనెగండ్లలోని బీసీ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. వీరిద్దరూ ప్రభుత్వం చేపట్టిన వర్క్ అడ్జస్ట్‌మెంట్ ప్రక్రియలో భాగంగా తాత్కాలిక పదోన్నతిపై ఇతర ప్రాంతాలకు వెళు_న్నారు. ఈ పాఠశాలలో బోధన సిబ్బంది లేక ఖాళీ కానుంది. ఇలాంటి పాఠశాలలో మండలంలోని అదనపు సిబ్బంది ఉన్న పాఠశాలల నుంచి వెంటనే ఉపాధ్యాయులను నియమిస్తామని ఎంఇఒ తెలిపారు.

మారెమ్మ విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్టాపన

- హాజరయిన కోట్ల దంపతులు

ప్రజాశక్తి- దేవనకొండ

విగ్రహావిష్కరణలో పాల్గొన్న కోట్ల దంపతులు

మండలంలోని పి.కోట కొండ గ్రామంలో గురువారం మారెమ్మ దేవత విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన ఆలయ కార్య నిర్వాహకులు చెన్నకేశవులు ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచరణల మధ్య వైభవంగా సాగింది. నూతన ఆలయ నిర్మాణానికి కృషి చేసిన కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామస్తులు, టిడిపి నాయకులు వారికి మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. నూతన దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి దేవత విగ్రహావిష్కరణ, ధ్వజస్తంభ ప్రతిష్టాపనను నిర్వహించారు. ప్రతిష్టాపన సందర్భంగా గ్రామంలో బంధుమిత్రులతో పండగ వాతావరణం నెలకొంది. దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన దాతలను ప్రత్యేకంగా శాలువా, పూలమాలలతో కోట్ల సుజాతమ్మ సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామస్తులు సుఖ సంతోషాలతో ఐక్యమత్యంతో కలిసిమెలిసి ఉండాలని, గ్రామాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. స్థానిక, జొన్నగిరి ఎస్ఐలు భూపాలుడు, రామాంజనేయులు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మండలంలోని బుర్రకుంట, కప్పట్రాళ్ల, నల్లచెలిమల, పి.కోటకొండ గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. టిడిపి నాయకులు లక్క సాగరం లక్ష్మిరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, నాయకులు సుభాన్, బడిగింజల రంగన్న, మల్లేపల్లి సుంకన్న, మాలిక్ బాషా, రాందాస్ గౌడ్, వెంకట స్వామి గౌడ్, బండ్లయ్య, రాజా సాబ్, పెద్దయ్య, వల్లే వెంకటేష్, ఆంజనేయ, కర్రెక్క, రామలింగడు, చిట్యాల రామాంజనేయులు, ముని రంగడు పాల్గొన్నారు.

ప్రశ్నించే అభ్యర్థులకు ఓటేయండి...

- యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్‌కుమార్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

శాసనమండలిలో ఉద్యోగ, ఉపాధ్యాయ నిరుద్యోగుల సమస్యలపై ప్రశ్నించే అభ్యర్థులు లేకపోతే నష్టం సంభవిస్తుందని, ప్రశ్నించేతత్వం గల పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించుకోవాలని వక్తలు కోరారు. గురువారం పట్టణంలోని మిలటరీ కాలనీ సమీపంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యల్లప్ప నూతన గృహ ప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాలూకా పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ ఉపాధ్యాయ, పట్టభద్రుల అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి పోతుల నాగరాజు, యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్, ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గోకారి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జయరాజు మాట్లాడారు. గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న దేశంలో రాష్ట్రంలోని పాలకులు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం సంక్షోభంలో పడిందని, పాలకులు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని తెలిపారు. దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పార్లమెంటులో బలం ఉందని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టడానికి తీసుకొచ్చిన వ్యవసాయ నల్ల చట్టాలను రైతులు రాజ్యాంగ స్ఫూర్తితోనే తిప్పి కొట్టారని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు సిపిఎస్‌ను వారం రోజుల్లో రద్దు చేస్తానని హామీఇచ్చారని గుర్తు చేశారు. విరమణను ఏ ఉద్యోగులు, ఉపాధ్యాయుడు అడగకపోయినా వయస్సు పరిమితిని పెంచి నిరుద్యోగుల కడుపు కొడుతున్నారన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా, ప్రభుత్వ పోస్టులు భర్తీ చేయకుండా నిరంకుశ వైఖరి కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. వీటిపై శాసనమండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. సిఐటియు జిల్లా నాయకులు బి.రామాంజనేయులు, సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, యుటిఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి శాంతి ప్రియ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యల్లప్ప, జిల్లా నాయకులు దేవపాల్, నరసింహులు, దావీద్, ఎం.నాగరాజు, ఎస్‌టియు నాయకులు సి.నాగరాజు, బసవరాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పట్టభద్రుల అభ్యర్థి పోతుల నాగరాజు

విద్యార్థుల ప్రతిభను వెలికి తీయాలి

- వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

విద్యార్థుల్లో పోటీతత్వం పెంచి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసే ప్రయత్నం చేయాలని వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణ పాఠశాల సిబ్బందికి సూచించారు. గురువారం చిప్పగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గతేడాది మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని మౌనికకు రూ.20 వేలు, రెండో స్థానంలో నిలిచిన రఘుకు రూ.10 వేలు, మూడో స్థానంలో నిలిచిన పురుషోత్తంకు రూ.5 వేల నగుదును గుమ్మనూరు నారాయణ అందించారు. ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు చదువుతోనే మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. మంత్రి జయరాం సహకారంతో బ్యాంకులో నగుదు జమ చేసి ప్రతేడాది వచ్చిన వడ్డీతో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతుల రూపంలో అందజేస్తానని పాఠశాల యాజమాన్యానికి తెలిపారు. ఎంపిపి జూటూరు హేమలత, సర్పంచి గోవిందరాజులు, ఎంపిటిసి ధర్మేంద్ర, ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, ఉపాధ్యాయులు హనీఫ్, రంగనాయకులు, రామాంజనేయులు, పిఇటి జానకి, వైసిపి నాయకులు గుంతకల్లు సూరి, రాజన్న, శ్రీధర్ బాలకృష్ణ, సతీష్, నారీ పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదాతలవుతారు

- జడ్‌పిటిసి విరుపాక్షి

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని నగరడోన గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం గ్రామ యువత, స్టార్ ఫ్రెండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 80 మంది యువకులు రక్తదానం చేశారు. ముఖ్యఅతిథిగా జడ్‌పిటిసి విరుపాక్షి హాజరయి మాట్లాడారు. గ్రామంలోని యువకులు, రక్త సహాయ బృందాలుగా ఏర్పడి రక్తం కొరత రాకుండా, సకాలంలో రక్తం దొరకక అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. అనంతరం స్టార్ ఫ్రెండ్స్ సంస్థ సభ్యులు మాట్లాడుతూ... రక్తదాన శిబిరాలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. స్టార్ ఫ్రెండ్స్ స్వచ్ఛంద సంస్థ కమిటీ సభ్యులు అనిల్ కుమార్, రమేష్, లక్ష్మి కాంత, సుంకయ్య, మల్లికార్జున, తిప్పయ్య, బాబు, లింగారెడ్డి, కోటిరెడ్డి, భీమారెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్, డాక్టర్ మంజునాథ్, గోపి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక ప్రోత్సాహం

ప్రజాశక్తి-ఆలూరు

మండలంలోని అరికేర డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు 2002-04 సంవత్సరం పూర్వ విద్యార్థులు గురువారం ఆర్థిక ప్రోత్సాహం అందించారు. పూర్వ విద్యార్థులు రామలింగయ్య, గోపాల్, పరశురాముడు, అశోక్ మాట్లాడారు. 2018 సంవత్సరం బ్యాచ్ నుంచి ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షల్లో సిఇసి, ఎంఇసి గ్రూపుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకం అందజేస్తున్నట్లు తెలిపారు. వెనకబడిన విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందించాలని 2018 నుంచి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతేడాదిలాగానే ఈఏడాది కూడా విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందజేసినట్లు తెలిపారు. ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాల, కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు పూర్వ విద్యార్థులు ఆర్థిక ప్రోత్సాహం అందజేసినందుకు ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తున్న నారాయణ

రక్తదానం చేస్తున్న యువతతో జడ్‌పిటిసి విరుపాక్షి

పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పూర్వ విద్యార్థులు

సిఐ భాస్కర్‌కు ఘన వీడ్కోలు

- సిఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులుకు స్వాగతం

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయం సిఐగా బాధ్యతలు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న భాస్కర్‌కు ఎస్ఐలు వేణుగోపాల్ రాజు, కిరణ్ బాబు ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. అలాగే సిఐగా బాధ్యతలు చేపట్టిన కుంచె శ్రీనివాసులుకు ఘన స్వాగతం పలికారు. గురువారం పోలీసు స్టేషన్ ఆవరణలో ప్రత్యేక వీడ్కోలు, ఆహ్వాన కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు విఆర్‌కు వెళ్తున్న భాస్కర్‌కు పూలమాల, శాలువాతో సన్మానించి, రాఘవేంద్రస్వామి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం సిఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులుకు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వేణుగోపాల్ రాజు, మాధవరం ఎస్ఐ కిరణ్ బాబులు సిఐ భాస్కర్ చేసిన సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తామని సిఐ శ్రీనివాసులుకు తెలిపారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, సర్పంచి భీమయ్య, ఎఎస్ఐ ఆనంద్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, కోదండరామిరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సిఐని సన్మానిస్తున్న పోలీసు సిబ్బంది

సిఐగా శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ

మంత్రాలయం సిఐగా కుంచె శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ చేపట్టిన బదిలీల్లో భాగంగా మంత్రాలయం సిఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న భాస్కర్‌ను కర్నూలు విఆర్‌కు పంపగా, కర్నూలు త్రీటౌన్‌లో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీనివాసులును మంత్రాలయం సిఐగా బదిలీ చేశారు. సిఐగా కుంచె శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టారు.

రాఘవేంద్రుని సన్నిధిలో భక్తుల కోలాహలం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో భక్తుల కోలాహలం నెలకొంది. గురువారం గణతంత్ర దినోత్సవం, వసంత పంచమి సందర్భంగా రాఘవేంద్రుని దర్శనార్థమై దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తుంగభద్ర నదిలో స్నానాలు చేసి, గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థుల నుంచి ఫల మంత్రాక్షితలతో ఆశీస్సులు పొందారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యమూ కలుగకుండా ఏర్పాటు చేశారు. అన్నపూర్ణ భోజనశాలలో భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీ చేశారు.

భోజనశాలలో తినుబండారాలను తనిఖీ చేసిన మేనేజర్

శ్రీమఠం నిర్వహణలో ఉన్న అన్నపూర్ణ భోజనశాలలో భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీకై తయారు చేసిన తినుబండారాలను మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు తనిఖీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రసాద వితరణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా చూడాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని సూపర్‌వైజర్ ప్రహ్లాదాచార్‌ను హెచ్చరించారు. భక్తుల కోసం తయారు చేసిన తినుబండారాలు రుచిగా ఉన్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. శుచి, శుభ్రత, నాణ్యతతో ప్రసాదం తయారు చేయాలని సూచించారు.

స్వర్ణమయమైన రాఘవేంద్రుని మూలబృందావనం

శ్రీమఠంలో రాఘవేంద్రుని మూల బృందావనం స్వర్ణమయమై భక్తులకు దర్శనమిచ్చారు. రాఘవేంద్రస్వామి బృందావనాన్ని పూజారులు నిర్మాల్యం చేసి తులసి అర్చన, పంచామృతాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం బృందావనాన్ని, స్వర్ణకవచాలతో, పట్టు వస్త్రాలతో, వివిధ పుష్ప హారాలతో అలంకరించారు. పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థులు రాఘవేంద్రుని ఆరాధ్య దైవమైన మూల రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాఘవేంద్రుని బృందావనాన్ని దర్శించుకున్నారు.

మాచాపురంలో నవగ్రహాల ప్రతిష్టాపన

- హాజరైన మాజీ సర్పంచి కాశీంవలీ

ప్రజాశక్తి - నందవరం

మండలంలోని మాచాపురం గ్రామంలో నవగ్రహాలను ప్రతిష్టించారు. గురువారం గ్రామంలో నవగ్రహాలను ఊరేగించారు. నవగ్రహాల ప్రతిష్టాపనకు మాచాపురం మాజీ సర్పంచి కాశీంవలీ, నడిపి పీరు సాహెబ్ హాజరయ్యారు. వారిని వేద పండితులు ఆశీర్వదించి శాలువాతో సన్మానించారు. ప్రతిష్టాపనకు హాజరై శ్రీకోటేశ్వర మాత దేవరకు రూ.10 వేలను గ్రామ పెద్దలకు అందజేశారు. టిడిపి గ్రామ నాయకుడు వెంకట్రాముడు, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, అగోలి హనుమంతు, కుమార్ రెడ్డి, చిన్న తిమ్మయ్య గురు, మద్దిలేటి, అగోల్ నాగేష్ నాయుడు, సోమన్న పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న నాయకులు

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మహాత్ముల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఎగురవేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ జెండాను ఎగురవేశారు. అంతకుముందు పోలీసులు కవాతు నిర్వహించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా అభిషేక్ కుమార్ మాట్లాడారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా రాజ్యాంగం రూపకల్పన జరిగిందన్నారు. అలాగే పట్టణంలోని డీఎస్పీ కార్యాలయ ఆవరణలో పోలీసుల నుంచి డీఎస్పీ వినోద్ కుమార్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జెండాను ఎగురవేశారు. నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించి అందరికీ న్యాయం జరిగేలా వ్యవహరించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో ఉన్న టిడిపి కార్యాలయం ముందు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి జెండాను ఆవిష్కరించారు. ఎస్‌కెడి కాలనీలో ఉండే ఆర్బిట్ ల్యాబ్ ఆవరణలో ల్యాబ్ సిఇఒ అల్తాఫ్, డాక్టర్ మధుసూదన్ జెండాను ఎగురవేశారు. మేనేజర్ సుధాకర్ ఉన్నారు. జ్యోతిర్మయి విద్యాసంస్థల ప్రతినిధులు మురళీబాబు, రఘురామయ్య జెండాను ఎగురవేశారు. తిరుమల్ నగర్‌లో ఉన్న అమరావతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో కరస్పాండెంట్ గుడిసె రామకృష్ణ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఫుడ్ కమిషన్ మాజీ సభ్యులు గుడిసె కృష్ణమ్మ హాజరయి జెండాను ఎగురవేశారు. రాంజల వద్ద ఉన్న భాష్యం స్కూల్‌లో వ్యాపారవేత్త ఎగ్గటి ప్రతాప్ జెండాను ఎగురవేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. భీమా ఇంజినీరింగ్ కళాశాలలో కరస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి జెండాను ఎగురవేశారు. మిల్టన్ గ్రామర్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ రమేష్ బాబు జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి జెండాను ఎగురవేశారు. మున్సిపల్ హైస్కూల్ నెహ్రూ మెమోరియల్ హై స్కూల్‌లో మున్సిపల్ ఛైర్మన్ శాంత, కమిషనర్ రఘురామిరెడ్డి జెండాను ఎగురవేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున, హలీం సిద్దిక్ ఉన్నారు. అలాగే గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి సీనియర్ న్యాయవాదులు నెట్టేకంటయ్య, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చంద్రయ్యలు పూలమాల వేసి నివాళులర్పించారు. సీనియర్ న్యాయవాదులు జనార్ధన్, రామాంజనేయులు, పరశురాం, రాజేంద్రప్రసాద్, లక్ష్మీనారాయణ లోకేష్ ఉన్నారు. **మంత్రాలయం** తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చంద్రశేఖర్, పోలీసు స్టేషన్‌లో సిఐ శ్రీనివాసులు, ఎంపిడిఒ కార్యాలయంలో ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ ప్రభావతి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచి తెల్లబండ్ల భీమయ్య జెండాను ఎగురవేశారు. **ఎమ్మిగనూరు** సోమప్ప సర్కిల్‌లో మాలమహానాడు కార్యాలయం ముందు జెండాను ఎగురవేశారు. ముఖ్య అతిథిగా మాలమహానాడు రాయలసీమ అధ్యక్షులు సి.రంగయ్య హాజరయ్యారు. జిల్లా నాయకులు నాగేంద్ర, గోవిందు, మురళీకృష్ణ, హుసేనప్ప, యూత్ నాయకులు కడివెల్ల రాముడు, నాని, మధు పాల్గొన్నారు. **చిప్పగిరి** తహశీల్దార్, మండల కార్యాలయం, రక్షకభట నిలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఎంపిపి జూటూరు హేమలత, జడ్‌పిటిసి విరుపాక్షి, వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ, వైసిపి యువ నాయకులు జూటూరు మారయ్య, సర్పంచి గోవింద రాజులు, ఎస్ఐ మల్లికార్జున, ప్రధానో పాధ్యాయులు రఘునాథ్, ఎంపిటిసి ధర్మేంద్ర జెండాను ఎగురవేశారు. చిప్పగిరి సచివాలయం, నేమకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాబా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు వేసిన జాతీయ నాయకుల వేషధారణ పలువురిని ఆకట్టుకుంది. **ఆస్పరి** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ రాధ, తహశీల్దార్ కుమారస్వామి, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, జడ్‌పిటిసి దొరబాబు, సిఐ అశోక్, జడ్‌పిహెచ్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుజాత, ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్ రఘురామ్ రెడ్డి, ఎస్ఐ వరప్రసాద్, స్త్రీ శక్తి భవనంలో మండల సమాఖ్య అధ్యక్షులు భాగ్యలక్ష్మి, బినిగేరి ఎంపిపి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగేంద్రప్ప, సర్పంచి వెంకటేష్ జెండాను ఎగురవేశారు. ఎపిఒ కృష్ణ మోహన్, వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, తిమ్మప్ప, భీమన్న, సోమన్న, వెంకటేష్, శంకర్, రామాంజిని, శాంతప్ప, గోవర్ధన, ప్రకాష్ పాల్గొన్నారు. అలాగే స్థానిక అంబేద్కర్ విగ్రహానికి కెడిసిసి జిల్లా డైరెక్టర్ రాఘవేంద్ర, సర్పంచి మూలింటి రాధమ్మ, వైస్ సర్పంచి వెంకటేశ్వరమ్మ, ఎగ్జిక్యూటివ్ అధికారి రామాంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వార్డు మెంబర్ అలీ బాష పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, గ్రామ సచివాలయాల, కార్యాలయాల ముందు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవనకొండ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ భూపాలుడు, ఎంపిడిఒ కార్యాలయం ముందు జడ్‌పిటిసి కిట్టు, ఎంపిడిఒ గౌరీ దేవి, తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ సుదర్శనం జెండాను ఎగురవేశారు. ఎఫ్ఆర్ హైస్కూల్, రెయిన్‌బో, విబిఆర్, జ్ఞాన సుధా, సరస్వతి విద్యానికేతన్, భారతి స్కూల్‌లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ఆకట్టుకున్నాయి. **హోళగుంద** పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ అబ్దుల్ జహీర్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హుస్సేన్ సాబ్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ దాసు నాయక్, సీజనల్ హాస్టల్‌లో ఉషోదయ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు నాగరాజులు జెండాను ఆవిష్కరించారు. **కౌతాళం** పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ జగన్మోహన్ రెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు గౌరమ్మ, ప్రతిభ హై స్కూల్‌లో కస్పాండెంట్ సయ్యద్ బాష, పంచాయతీలో సర్పంచి పాల్ దినకరన్, వైసిపి మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాదాచారి, యోగేశ్వర్ రెడ్డి జెండాను ఎగరవేశారు. ప్రతిభ హైస్కూల్‌లో పోరాట సమరయోధుల వేషధారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఆటల పోటీలు బహుమతులు అందజేశారు. **కోసిగి (రూరల్)** మేజర్ పంచాయతీలో సర్పంచి అయ్యమ్మ జెండాను ఎగురవేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ఆదోని ఆర్బిట్ ల్యాబ్‌లో జెండాను ఎగురవేస్తున్న డాక్టర్ మధుసూదన్

ఆదోనిలో...

ఆదోనిలో గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తున్న గుడిసె కృష్ణమ్మ

చిప్పగిరి మండల కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ప్రజా ప్రతినిధులు

ఆస్పరిలో జెండాను ఎగుర వేస్తున్న అధికారులు

దేవనకొండ : తెర్నేకల్లులో జెండాను ఎగురవేస్తున్న సర్పంచి అరుణ్ కుమార్

కౌతాళంలో స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణలో ఉన్న విద్యార్థులు

కోసిగిలో జెండాను ఎగురవేస్తున్న సర్పంచి అయ్యమ్మ

వన్ టౌన్ సిఐకి ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి - ఆదోని

ప్రశంసాపత్రం అందుకున్న ఆదోని సిఐ, పోలీసులు

ఆదోని వన్‌టౌన్ పోలీసులకు ప్రశంసలు వెల్లువెత్తాయి. గురువారం కర్నూలు నగరంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ కోటేశ్వరరావు, ఎస్పీ సిద్ధార్థ కౌశల్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఆదోని వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో నేరాలు అరికట్టడం, ప్రాపర్టీ రికవరీ చేయడం, రాత్రి వేళలో పోలీసు గస్తీ, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడడం, మట్కా, పేకాట, సారా విక్రయం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం, పెండింగ్ కేసులు పరిష్కరించడం వంటివి పరిగణనలోకి తీసుకొని తమను ఉత్తమ అవార్డుకు ఎంపిక చేశారని సిఐ విక్రమ్ సింహా తెలిపారు. ఒకే స్టేషన్‌లో సిఐతో పాటు నలుగురు పోలీసులు ప్రశంసాపత్రాలు అందుకోవడం పట్ల పలువురు అభినందించారు. ప్రశంసాపత్రం అందుకున్న వారిలో హెడ్ కానిస్టేబుల్ హాజీ బాష, పోలీసులు మహేషప్ప, లక్ష్మణ్, లీలావతి ఉన్నారు. మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్తామని వారు తెలిపారు. **నందవరం** మండలంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కలెక్టర్ కోటేశ్వర రావు చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. సీనియర్ సిఆర్‌పి ఉరుకుంద, సర్వేయర్లు ముగతి శేఖర్, హనుమంతులు సేవా పురస్కారాలు అందుకున్నారు. **దేవనకొండ** మండలంలోని వెలమకూరు పంచాయతీలో పని చేస్తున్న జెఎల్ఎం నవాబ్ జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. సచివాలయ పరిధిలో 700 ఇంటి, వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. ప్రతినెలా జీరో బకాయిలు చేస్తున్నారు. **ఎమ్మిగనూరు** తహశీల్దార్ బి.జయన్న కలెక్టర్ పి.కోటేశ్వరరావు చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. దైవందిన్నె విఆర్ఒ వెంకటేశ్వర్లు, రాళ్లదొడ్డి విఆర్ఒ సుబ్బలక్ష్మి, గార్లదిన్నె విలేజ్ సర్వేయర్ పరశురాముడు, రాళ్లదొడ్డి విలేజ్ సర్వేయర్ సాజిద్, పెసలదిన్నె విఆర్ఎ నరసింహులు ప్రసంసాపత్రాలు అందుకున్నారు. మున్సిపల్ కార్యాలయం నుంచి కమిషనర్ ఎన్.గంగి రెడ్డి, టిపిఒ గోపాలకృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ లక్ష్మన్న, వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీ శ్రీనివాసులు, వార్డు అమెనిటిస్ సెక్రటరీ తిలక్ కుమార్, వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ హంపి రెడ్డి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. **హాలహర్వి** ఎస్ఐ విజయ్ కుమార్ కలెక్టర్ పి.కోటేశ్వరరావు చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. కానిస్టేబుల్ అయ్యస్వామి ప్రసంసాపత్రం అందుకున్నారు. **ఆలూరు** మండలం మనేకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.విజయ్ కుమార్ కలెక్టర్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు.

నందవరం : అవార్డు అందుకుంటున్న ఉరుకుంద

దేవనకొండ

ఎమ్మిగనూరు తహశీల్దార్ జయన్న

ఆలూరు...